RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 369 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# సస్పెన్స్‌కు తెర.. భారత్‌కు జిన్‌పింగ్!



**బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు రానున్నారు.**

**ఈ నెల 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు**

**చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాకపై మాత్రం తొలి నుంచి సందిగ్ధతే నెలకొన్న సంగతి తెలిసిందే.**

ఇంటర్నెట్ డెస్క్:

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్ పర్యటన విషయంలో కొనసాగుతోన్న సస్పెన్స్‌కు తెరపడింది. బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు రానున్నారు. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వ రంగ మీడియా సంస్థ జిన్హువా వెల్లడించింది. దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఈ నెల 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది ఈ సదస్సుకు మిగతా సభ్య దేశాల అగ్రనేతలు హాజరవుతుండగా.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాకపై మాత్రం తొలి నుంచి సందిగ్ధతే నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే, తమకు కూడా ఎలాంటి అధికారిక సమాచారం లేదని అంతకుముందు చైనా విదేశాంగ శాఖ చెప్పడంతో.. అసలు జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సుకు వస్తారా? లేదా? అనే అంశంపై సందిగ్ధత నెలకొంది. చివరకు జిన్‌పింగ్ పర్యటనపై చైనా అధికారిక మీడియా నుంచి ప్రకటన వెలువడడం గమనార్హం. భారత్-చైనా మధ్య దశాబ్దాలుగా సరిహద్దు విభేదాలు నెలకొన్నాయి. 1962లో యుద్ధం వీటికి నాంది పలికిందని చెప్పొచ్చు. 2020లో గల్వాన్ ఘర్షణతో అవి మరింత తీవ్రరూపం దాల్చాయి. అయితే ఈ మధ్యకాలంలో రెండు దేశాలు కాస్త పట్టువిడుపులు ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తోంది. గతేడాది షాంఘై సహకార సదస్సు కు ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే. ఇక ఈ బ్రిక్స్ సదస్సుకు ముందు మోదీ, జిన్‌పింగ్ ప్రత్యేకంగా భేటీ అయి ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాఅం ఉన్నట్లు సమాచారం.

# మెగా డీఎస్సీ ప్రక్రియలో భారీ అవకతవకలు



- డీఎస్సీ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుకు తీసుకొస్తా
- స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారని ప్రశ్న
- జూడో ఆట కింద 39 మందికి ఉద్యోగాలు ఇచ్చారని విమర్శ

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని వైసీపీ అధినేత జగన్ మరోసారి ఆరోపించారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసత్యాలు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన అన్ని ఆధారాలను త్వరలోనే సమగ్రంగా ప్రజల ముందుకు తీసుకొస్తానని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే ఒక్క వ్యక్తికి/సంస్థకు ఎలా అప్పగిస్తారని - మిగతా3లో




## ఏపీలోని 8 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..

- ఏపీలోని 8 జిల్లాలకు రాగల 3 గంటలకు ఆరెంజ్ అలెర్ట్
- విశాఖ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రభావం
- పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు
- చెట్ల కింద, హోర్డింగుల వద్ద ఉండవద్దని ప్రజలకు సూచన

## ప్రజల అంచనాలకు తగ్గట్టు

# కలెక్టర్లు మారాలి

- టెక్నాలజీ, ఏఐ వాడకం తప్పనిసరి: సీఎం చంద్రబాబు
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొత్త తరం నాయకత్వ పద్ధతులు అలవర్చుకోవాలని కలెక్టర్లకు సూచన
- పరిపాలనలో ఏఐ, టెక్నాలజీ వినియోగంతో కచ్చితమైన ఫలితాలు సాధించాలని నిర్దేశం
- అధికారులు, నేతలకు విశ్వసనీయతే అత్యంత ప్రధానం అన్న సీఎం
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలోచనా విధానం మార్చుకోవాలని పిలుపు




అమరావతి

ప్రజల ఆశలు, అంచనాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని, కొత్త తరం నాయకత్వ పద్ధతులను (న్యూ ఏజ్ లీడర్షిప్) అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పరిపాలనలో టెక్నాలజీని అందిపుచ్చుకుని, వేగవంతమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో "లీడర్షిప్ - న్యూ ఏజ్ గవర్నెన్స్" అనే అంశంపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "గతంలో అనేక అంశాలపై దృష్టి సారించినా, ఇప్పుడు ప్రధానంగా నాయకత్వంపైనే ఆలోచించాలని నిర్ణయించాం. సరైన నాయకత్వంతోనే వేగంగా ఫలితాలు సాధించి, స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలను చేరుకోగలం. - మిగతా3లో



**బీఆర్ఎస్ కుట్రలను బలంగా తిప్పికొట్టాలి**

## ఆరు డీఏలు త్వరలో

# ప్రకటిస్తాం

- ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డీఏలపై సీఎం రేవంత్ కీలక హామీ
- ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో జేఏసీ చర్చలు
- పీఆర్‌సీ నివేదికను వెంటనే అందేలా చర్యలు
- ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తెలియజేసిన నేతలు

హైదారాబాద్

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు. పీఆర్‌సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్ఈ ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు. ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్‌సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. - మిగతా3లో



## ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

- రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి
- ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడి
- విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎం

హైదారాబాద్

తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం - మిగతా3లో

మహాన్ న్యూస్

## ఈరోజు చాకలి ఐలమ్మ గారి 41వ వర్ధంతి.

సెప్టెంబర్ 10 0 9 2026 గురువారం.



ఎం నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 996613 2767 ఈ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ గారు విగ్రహ వద్ద స్థానిక రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ గారు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు రజక సంఘం నాయకులతో కలిసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం తాజా మాజీ కార్పొరేటర్ గారు మాట్లాడుతూ సాకలి ఐలమ్మ గారు చేసిన సేవలను కొనియాడి తెలంగాణ ప్రజలు తెగువన పోరాటపూర్తిని ప్రపంచానికి సాటిన చాకలి ఐలమ్మ గారు మనందరికీ పూజదాయకం అని చెప్పారు.

## మన రాజకీయ గురువు తుళ్ళ దేవేందర్ గౌడ్ కుమారుడు తుళ్ళ వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయుల సమ్మేళనానికి అందరూ హాజరు కావాలి మీ కర్నాటి




ఉప్పల్ శిల్పారామం నందు జరుగు ఆత్మీయ సమ్మేళనానికి మన బీసీ నాయకులు బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్క బీసీ అన్న తమ్ములు బీసీ అక్కాచెల్లెళ్లు బీసీ యువతీ యువకులు బీసీ రాజకీయ నాయకులు బీసీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు బీసీలకు సంబంధించిన ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని పెద్దలు దేవేందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వారి యొక్క కుమారుడు వీరేందర్ గౌడ్ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను ఎందుకనగా నా యొక్క రాజకీయ గురువు ఇప్పటికే కాదు ఎప్పటికైనా నా కొన ఊపిరి కాదు ఊపిరి పోయేంతవరకు కూడా మనబీసీ నాయకుడు మన గీత నాయకుడు మన గౌడ నాయకుడు మనప్రాంతవాసి మన మహేశ్వరం మండలాన్ని ప్రపంచ చిత్రపటంలో నిలిపిన వ్యక్తిగా ఒక శక్తిగా నేను అభివర్ణిస్తాను అలాగే మన ప్రాంతానికి ప్రపంచ స్థాయి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ను తెచ్చిన ఘనత మన బీసీ బిడ్డ బీసీల ఆరాధ్య దైవం దేవేందర్ మన ముద్దుబిడ్డ మన మండల బిడ్డ మన ప్రాంత బిడ్డ మన మండలానికి అల్లునిగా ఎంతో అభివృద్ధి చేసిన వ్యక్తిగా ఒక శక్తిగా ఒక ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ మరియు ఔటర్ రింగ్ రోడ్డు ఫ్యాబ్సిటీ హార్డ్వేర్ పార్క్ ఇలాంటివి ఎన్నో జాతీయ అంతర్జాతీయ సంస్థలను నెలకొల్పి నేడు వేలాదిమందికి లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న నా అన్నగారికి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారికి నమ్మకస్తునిగా కుడి భుజముగా చంద్రబాబు నాయుడు గారి యొక్క సహాయ సహకారాలతో మన ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి పరిచిన వీరిద్దరికీ నా అభినందనలు శుభాకాంక్షలు మరి శుభాభివందనాలు తెలుపుతూ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనబీసీ బిడ్డ మన గీత బిడ్డ మనగౌడ బిడ్డ దేవేందర్ గౌడ్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ స్థాయి ముఖ్యమంత్రిగా ఎంతో అభివృద్ధి పరిచిన నా దేవేందర్ గౌడ్ గారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు పాదాభివందనాలు తెలుపుతూ నిన్ను అభిమానించే కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు కర్నాటి

## తానూరు లో ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్ శ్రీనివాస్ ముథోల్ నియోజకవర్గం, 10 సెప్టెంబర్** నిర్మల్ జిల్లా తానూరులో అన్నదాతకు సాగులో తోడుండే మూగజీవాలను కొలిచే పొలాల అమావాస్యను గురువారం ఘనంగా జరుపుకున్నారు. రైతులు తమ బసవన్నలను పూల దండలు, గజ్జెలు, కొత్త కన్నాలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు. పిండి వంటలతో నైవేద్యాలు సమర్పించి, ఎడ్లకు తినిపించారు. అనంతరం అన్నీ దేవాలయాల్లో ఎడ్లతో ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంను గాదేవార్ వెంకటేష్ గారు ప్రారంభించారు.

## కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆబిద్ పుట్టినరోజు ఘనంగా జరిగినది,,



ఆందోల్ జోగిపేట్ మైనార్టీ నాయకులు ఆధ్వరంలో కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆబిదపుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు చింటూ,మైనార్టీ నాయకులు గజమాల వేసి మైనార్టీ నాయకులు రసూల్ ఇమ్రాన్ హుస్సేన్ కుమార్ కాజా ప్రశాంత్ దినేష్ హర్షద్ జావిద్ ఆదిల్ బాబా సాబీర్ ఇస్మాయిల్ షేక్ గౌసకేక్ కట్ చేసి ఈ సొంటి ఇంకా ఎన్నో పుట్టినరోజు రుపుకోవాలని కోరుకుంటూ ఘనంగా పుట్టినరోజు జరిపారులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఆమె త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, విజేందర్ రెడ్డి, వేణుగోపాలస్వామి, కౌన్సిలర్లు పొన్న రాజేందర్ రెడ్డి, లాడే మల్లేశం, నవీన్, నాయకులు విఠల్, కసిని శ్రీకాంత్, విష్ణువర్ధన్, మోహన్, అజీమ్, శ్రవణ్ రెడ్డి, లాడే బాలు, శరత్, రవి, సంగమేష్, ఆంజనేయులు, గురు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు మట్టి వినాయక విగ్రహం అందజేత



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు బీఆర్ఎస్వీ నాయకులు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్రజలు కూడా మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని వారు సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అఖిల్ పేర్కొన్నారు. .ఈ సందర్భంగా ఎస్పీ మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో అసద్,అడ్నాన్, సబీల్ తదితరులు ఉన్నారు

## పొలాల అమావాస్య పండగ



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :10-09-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ మండల్ గన్నోర గ్రామంలో అంగరంగ వైభవంగా ఇది రైతన్నల పండుగ గోమాతకు కృతజ్ఞత తెలియజేసి పవిత్రమైన రోజు ప్రకృతి కటాక్షంతో మీ పంటలు పుష్పలంగా పండి సుఖసంతోషాలతో నిండి ఉండాలని గ్రామ పెద్దలు వీడిసి మెంబర్లు ఆకాంక్షిస్తున్నారు

## పేదల ఆరోగ్యానికి బి ఆర్ ఎస్ అండ. బి ఆర్ ఎస్ ఎల్ పి విప్ శ్రీ కె.పి వివేకానంద.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 10 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ .** కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూపాయలు రెండు లక్షల ఎల్ఓసిని జీడిమెట్ల 132 వ డివిజన్ జీడిమెట్ల గ్రామానికి చెందిన చిరోలి గృతీక్ యాదవ్ తండ్రి పరుష రాముకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీ వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చు భారం తగ్గించి అవసరమైన సమయానికి అండగా నిలవడమే బిఆర్ఎస్ ప్రజాసేవ లక్ష మణి తెలిపారు పేద ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తూ సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద గారికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బీఆర్ఎస్ యువ నాయకుల అరెస్టు




**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బీఆర్ఎస్ యువ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతును అణచివేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం, ప్రజల గొంతును వినిపించడం ప్రతిపక్షాలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన తమను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును అణచివేయడం ద్వారా ప్రజల సమస్యలను మరుగునపెట్టలేరని, బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ లాడే బాలు, చిన్నా తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణుల నివాళులు



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఆమె త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, విజేందర్ రెడ్డి, వేణుగోపాలస్వామి, కౌన్సిలర్లు పొన్న రాజేందర్ రెడ్డి, లాడే మల్లేశం, నవీన్, నాయకులు విఠల్, కసిని శ్రీకాంత్, విష్ణువర్ధన్, మోహన్, అజీమ్, శ్రవణ్ రెడ్డి, లాడే బాలు, శరత్, రవి, సంగమేష్, ఆంజనేయులు, గురు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


## అంగరంగ వైభవంగా పొలాల అమావాస్య ( పోలాల పండుగ లేదా ఎడ్ల పండుగ).



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:** 10-9-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని వివిధ గ్రామాలలో పొలాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెలంగాణలో ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఈ పండుగను జరుపుకుంటారు.వ్యవసాయ పనుల్లో రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ రాత్రింబవళ్ళు కష్టపడే కాడెద్దులకు క్రృతజగ్నత చెప్పుకోవడం ఈ పండుగ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.శ్రావణ మాసంలో వచ్చే చివరి రోజైన అమావాస్య నాడు ఈ పండుగను నిర్వహిస్తారు. ఏడాది పొడవునా ఎండనక,వాననక పొలం పనుల్లో కష్టపడి సిరుల పంటలు పండించడానికి సహాయ పడిన, బస వన్నల ( ఎద్దుల) శ్రమను గుర్తించి, వాటి పట్ల కృతజ్ఞతా భావాన్ని చాటుకోవడానికి ఈ వేడుకను చేస్తారు.పండుగ రోజున ఎద్దులను ఎలాంటి వ్యవసాయ పనులకు ఉపయోగించకుండా వాటికి పూర్తి విశ్రాంతిని ఇస్తారు. ఈ పండుగ రోజు ఉదయాన్నే ఎద్దులను వాగులు, చెరువుల వద్దకు తీసుకెళ్లి శుభ్రంగా స్నానం చేయిస్తారు. కొమ్ములకు వివిధ రకాల రంగులు పూసి,ఒంటిపై రంగు రంగుల దుస్తులు, ఘంటలు, కుంకుమ బొట్లతో అందంగా ముస్తాబు చేస్తారు. అనంతరం ఊరిలోని ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి, వాటిని శివుని వాహనమైన నందీశ్వరుడిగా, బసవేశ్వరుడిగా భావించి ధూపదీప నైవేద్యాలతో పూజిస్తారు. ఈ పండుగ రోజు ఎద్దులకు ఎంతో ఇష్టమైన పురన్ పోలీ ( బూరెలు) అనే తీపిగా ఉండే వంటకాన్ని ప్రత్యేకంగా తయారు చేసి నైవేద్యంగా తినిపిస్తారు. ఒక పురాణ కథ ప్రకారం ఏడాదంతా కష్టపడే తన పుత్రులైన నందీశ్వరులను ( ఎద్దులను) చూడాలని పార్వతీ దేవి శివుడితో కోరగా, అప్పుడు ఈ రోజున వాటిని అలంకరించి చూపిస్తాడు.ఆ రూపంలో ఉన్న ఎద్దులను చూసి మురిసిపోయిన పార్వతీ దేవి వాటిని పూజించిన వారికి సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.ఇదే రోజున మహిళలు తమ పిల్లల ఆయురారోగ్యాలు, యోగ క్షేమాల కోసం " పోలాల అమావాస్య వ్రతం" ఆచరిస్తూ పోలేరమ్మ ( పోలంబ) దేవిని కూడా పూజిస్తారు.

# గోవింద్ వల్లభ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

గోవింద్ వల్లబ్ పంత్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 10 సెప్టెంబర్ 1887 రోజున మరణము, 7 మార్చ్ 1961 రోజున గోవిందు వల్లభు పంత్ భారతీయ రాజకీయవేత్త స్వాతంత్ర సమరయోధులు భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో నాయకుడు ఆధునిక భారతదేశపు వాస్తు శిల్పిలలో ఒకరు మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ వల్లభాయ్ పటేల్ తో పాటు పంత్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక వ్యక్తి తరువాత భారత ప్రభుత్వంలో కీలక వ్యక్తి అతను ఉత్తర రాజకీయ నాయకులలో అగ్రగామి అప్పుడు యునైటెడ్ ప్రావెన్సీస్ అని పిలుస్తారు భారతీయ యూనియన్ జాతీయ భాషగా హిందీని స్థాపించడానికి విఫలమైన ఉద్యమంలో కీలకపాత్ర పోషించినాడు నేడు అనేక భారతీయ ఆసుపత్రిలో విద్యాసంస్థలు పునాదులు అతని పేరును కలిగి ఉన్నాయి ఐదవ హోం శాఖ మంత్రి పదవి కాలం 10 జనవరి 1955 నుండి 7 మార్చి 1961 వరకు ఒకటవ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి కాలం 26 జనవరి 1950 నుండి 27 డిసెంబర్ 1954 వరకు రెండవ యునైటెడ్ ప్రావెన్సీస్సుల ముఖ్యమంత్రి పదవీకాలం, 1 ఏప్రిల్ 1946 నుండి 26 జనవరి 1950 వరకు వ్యక్తిగత వివరాలు 10 సెప్టెంబర్ 1887 రోజున కుంటు వాయువ్య ప్రావిన్సీలు బ్రిటిష్ ఇండియా ప్రస్తుత రోజు ఉత్తరాఖండ్ ఇండియా భారత దేశము మరణము, 7 మార్చ్ 1961 అప్పటి వయస్సు 73 సంవత్సరములు మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం జాతీయత భారతీయుడు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ బంధువులు ఇలా పంత్ సంతానం ముగ్గురు చంద్ర కృష్ణ నివాసము, 6 నంబర్ మౌలానా ఆజాద్ రోడ్ న్యూఢిల్లీ పూర్వ విద్యార్థి అలహాబాద్ విశ్వవిద్యాలయం వృత్తి న్యాయవాది స్వాతంత్ర కార్యకర్త ఒక పేద కుటుంబంలో జన్మించిన వకీలు వృత్తిని ఎంచుకొని 1914లో మొట్టమొదటిసారి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక రాజ్యంలో విజయం సాధించాడు 1921లో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి గెలవడం ద్వారా ప్రత్యక్ష రాజకీయాలలోకి అడుగు పెట్టాడు 1937 నుండి 1939 వరకు 1946 నుండి 1950 వరకు సంయుక్త రాజ్యాలకు యునైటెడ్ ప్రైవెన్సీస్ ముఖ్యమంత్రిగా ఆ పైన ఉత్తర్ ప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1950 నుండి 1954 లలో తొలి ముఖ్యమంత్రిగా పని చేసినాడు 1955లో కేంద్ర ప్రభుత్వంలో హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు ఇతనికి 1957లో భారతరత్న పురస్కారం లభించింది తొలి జీవితం పంత్ 1887 సెప్టెంబర్ 10న ఆల్మోరా సమీపంలోని షాహి దేవి కుండ వాలు పై ఉన్న కుంట్ గ్రామంలో జన్మించినాడు అతను కుమారి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు అతని తల్లి పేరు గోవింద భాయ్ తండ్రి మనోరత్ పంత్ వల్ల తండ్రి ప్రభుత్వ అధికారి అందువలన ఉద్యోగరీత నిరంతరం తిరుగుతూ ఉండేవాడు స్థానికంగా ఉన్న ఒక ముఖ్యమైన ప్రభుత్వ అధికారి ద్వారా గోవింద్ వ్యక్తిత్వం రాజకీయ అభిప్రాయాలను రూపొందించడంలో అతని తాత బద్రి దత్ జోషి ముఖ్యపాత్రను పోషించినాడు పంత్ అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు తర్వాత కాశీపూర్ లో న్యాయవాదిగా పనిచేసినాడు అక్కడ అతను 19 1 4 లో బ్రిటిష్ రాజకు వ్యతిరేకంగా చురుకైన పనిని ప్రారంభించినాడు బ్రిటిష్ అధికారుల లగేజీని స్థానికులు ఉచితంగా రవాణా చేయాల్సిన కూలి బేగర్ చట్టంపై విజయవంతమైన సవాలులో అతను ఒక స్థానిక పరిషత్ లేదా గ్రామ మండలకి సహాయం చేశాడు 1921లో అతను రాజకీయాల్లోకి ప్రవేశించాడు ఆగ్రా ఊదు యునైటెడ్ ప్రావెన్సీ ల శాసనసభకు ఎన్నికయ్యారు స్వతంత్ర పోరాటం అత్యంత సమర్థుడైన న్యాయవాదిగా పేరుగాంచిన 1920 ల మధ్యలో కాకోరి కేసులో పాల్గొన్నా రాంప్రసాద్ బిస్మిల్ అశ్వా కుల్లా ఖాన్ ఇతర విప్లవకారులకు ప్రాతినిధ్యం వహించడానికి కాంగ్రెస్ పార్టీ చే నియమించింది అతను 1928లో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో పాల్గొన్నారు జవహర్లాల్ నెహ్రూ తన ఆత్మ కథలో నిరసనల సమయంలో పంతు తనకు అండగా నిలిచిన వివరాల గురించి రాస్తూ అతని పెద్ద వ్యక్తి అతనిని పోలీసులు తేలికగా లక్ష్యంగా తీసుకున్నారని పేర్కొన్నారు ఆ నిరసనలలో అతను తీవ్ర గాయాల పాలయ్యాడు అది అతని జీవితాంతం తన వీపును నిటారుగా చేయకుండా నిరోధించింది 1930లో గాంధీ మునుపటి చర్యల నుండి ప్రేరణ పొందిన సాల్ట్ మార్చి నిర్వహించినందుకు అతని అరెస్టు చేసి కొన్ని వారాల పాటు జైల్లో ఉంచారు 1933లో అప్పుడు నిషేధించబడిన ప్రావెన్షియల్ కాంగ్రెస్ శశాంక్ కు హాజరైనందుకు హర్షదేవ్ బహుగుణ గాంధీ తోపాటు అతనిని అరెస్టు చేసి ఏడు నెలల పాటు జైల్లో ఉంచారు 1935లో నిషేధం రద్దు చేయబడింది కొత్త శాసనసభ మండలి లో చేరాడు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో పంత్ వారియుద్ధప్రయత్నాలలో బ్రిటిష్ రాజుకు మద్దతు ఇవ్వాలని సూచించిన గాంధీ వర్గం సుభాష్ చంద్రబోస్ వర్గం మధ్య ట్రై బ్రేకర్ గా వ్యవహరించాడు బ్రిటిష్ రాజును అన్ని విధాలుగా బహిష్కరించడానికి పరిస్థితిని సద్వినియోగం చేసుకోవాలని సూచించినాడు 1934లో కాంగ్రెస్ చట్టసభల బహిష్కరణను ముగించారు పంత్ కేంద్ర శాసనసభకు ఎన్నికయ్యారు అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి డిప్యూటీ లీడర్ అయ్యాడు 1940లో సత్యాగ్రహ ఉద్యమాన్ని నిర్వహించడంలో సహాయపడినందుకు పంత్ జైలు పాలు అయ్యాడు 1942లో క్విట్ ఇండియా తీర్మానంపై సంతకం చేసినందుకు మళ్లీ అరెస్టు చేయబడ్డాడు 1945 మార్చి వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఇతర సభ్యులతో కలిసి మూడు సంవత్సరాలు అహ్మదాబాద్ కోటలో గడిపాడు ఆ సమయంలో జవహర్లాల్ నెహ్రూ పంత్ ఆరోగ్యం దెబ్బతిన్నదనే కారణం పై విడుదల కోసం విజయవంతంగా అభ్యర్థించాడు 1937 నుండి 1939 వరకు యునైటెడ్ ప్రావిన్సీల ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు 1945లో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం ప్రావెన్షియల్ చట్టసభలకు కొత్త ఎన్నికలను ఆదేశించింది యునైటెడ్ ప్రావెన్సీ లలో 1946 ఎన్నికలలో కాంగ్రెస్ మెజార్టీ సాధించింది మళ్ళీ ప్రధానమంత్రి అయ్యాడు 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కొనసాగాడు ఉత్తర ప్రదేశ్ లో అతని న్యాయమైన సంస్కరణలు సుస్థిరమైన పాలన భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్వీకరించింది ఆ స్థానంలో అతను సాధించిన విజయాలలో జమీందారీ వ్యవస్థ రద్దు ఉంది. అలాగే అతను హిందూ కోడ్ బిల్లును ఆమోదించాడు హిందూపురుషులకు ఏక స్వామ్యాన్ని తప్పనిసరి చేశాడు హిందూ మహిళలకు పూర్వీకుల ఆస్తికి విడాకులు వారసత్వ హక్కులను కల్పించినాడు 55 జనవరి 3న కేంద్ర మంత్రివర్గంలో పోర్టు పోలియో లేకుండా క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి లక్నో నుండి ఢిల్లీకి వెళ్ళాడు




భారత కేంద్ర హోం మంత్రి కేంద్ర మంత్రివర్గంలో హోమిశాఖ మంత్రిగా 1950 జనవరి 10న జవహర్లాల్ నెహ్రూ నియమించాడు 1955 నుండి 1961 వరకు కేంద్ర హోం మంత్రిగా పనిచేసినాడు భాషాపరంగా రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ అతని ముఖ్య విజయం కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాల అధికారిక భాషగా ఏందిని స్థాపించడానికి అతను బాధ్యత వహించాడు కేంద్ర హోం మంత్రిగా ఉన్న సమయంలో పంతుకు 1957 జనవరి 26న భారతరత్న లభించింది మరణము 1960లో అతను గుండెపోటుతో బాధపడ్డాడు అప్పటికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి అతని స్నేహితుడు బీదర్ చంద్రరాయితో సహ భారతదేశంలోని అగ్ర వైద్యులు అతని చికిత్స అందించాలని అతని ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది అతను 1961 మార్చి 7వ తేదీన 74 సంవత్సరాల వయసులో సెరిబ్రల్ స్టోక్ తో మరణించినాడు ఆ సమయంలో అతను అప్పటికి భారత హోం మంత్రి పదవిలో ఉన్నాడు అతనికి సంతాపం తెలుపుతూ అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా పేర్కొన్నాడు పండిత్ గోవింద్ వల్ల నాకు 1922 నుండి తెలుసు ఈ దీర్ఘాల వ్యవధిలో అతని నుండి పరిగణన మాత్రమే కాదు ఆప్యాయత కూడా పొందడం నా విశేషం అతని శ్రమను అతని విజయాలను అంచనా వేయడానికి ఇది సమయం కాదు దుఃఖంలో మాటలు రావడం లేదు నేను అతనిని ప్రేమించే ఆరాధించే వారి అందరి కోసం అతని ఆత్మకు శాంతిని కోరుతూ ప్రార్థించగలగాడు ఈరోజు గోవిందు వల్ల పంత్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996లో న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు కర్నాటి

# కళ్లెం పూడి రాధాకృష్ణ రావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

కళ్లెంపూడి రాధాకృష్ణ రావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం సి ఆర్ రావుగా పేరుపొందిన కళ్లెంపూడి రాధాకృష్ణారావు గారి జననము 10 సెప్టెంబర్ 1920 రోజున మరణము 22 ఆగస్టు 20 23 రోజున గణిత శాస్త్రజ్ఞుడు గణాంక శాస్త్రజ్ఞుడు ఆయన అమెరికన్ భారతీయుడు ఆయన పెన్ స్టేట్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ యూనివర్సిటీ ఆఫ్ బెఫోలో రీసెర్చ్ ప్రొఫెసర్ గా చేశాడు అతనికి ఎన్నో గౌరవ పురస్కారాలు డిగ్రీ పట్టాలు గౌరవాలు అందాయి వాటిలో 22 కు గాను యూఎస్ నేషనల్ మెడికల్ ఆఫ్ సైన్స్ చెప్పుకోదగింది ది అమెరికన్ స్టాటిస్టికల్ అసోసియేషన్ ప్రకారం ఇతను ఒక చారిత్రక వ్యక్తి ఇతని పనితనం గణాంక శాస్త్రాన్ని కాక ఎకానమిక్స్ జెనెటిక్స్ జియాలజీ నేషనల్ ప్లానింగ్ డెమోగ్రఫీ బయోమెట్రిక్ మెడిసిన్ వంటి శాస్త్రాలను ప్రభావితం చేస్తుంది టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం ఇతను భారత దేశపు పదిమంది నిత్య శాస్త్రజ్ఞులలో ఒకడు జననము 10 సెప్టెంబర్ 1920 హాదగల్లి మైసూర్ రాజ్యం బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 22 ఆగస్టు 20 23 వయస్సు 102 సంవత్సరములు డెఫోలో న్యూయార్క్ లో మరణించినారు నివాసం భారతదేశం యునైటెడ్ కింగ్డమ్ అమెరికా పౌరసత్వం అమెరికా రంగములు గణిత శాస్త్రం గణాంక శాస్త్రం భారత గణాంక శాస్త్ర సంస్థ కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పెన్సిల్ స్టేట్ విశ్వవిద్యాలయం స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్ బఫెలో చదువుకున్న సంస్థలు ఆంధ్ర విశ్వవిద్యాలయం కలకత్తా విశ్వవిద్యాలయం కింగ్స్ కళాశాల కేంద్రం పరిశోధన సలహాదారులు రోనాల్డ్ ఫిషర్ డాక్రోల్ విద్యార్థులు రాధా లః వి ఆర్ వరదరాజన్ ఎస్సార్ శ్రీనివాస వరసరాజన్ ప్రసిద్ధి క్రీమర్ రావు పరిమితి రావు బ్లాక్ వెల్ సిద్ధాంతం ముఖ్యమైన పురస్కారాలు పద్మ విభూషణ్ నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ ఎస్ ఎస్ బట్ నగర్ ప్రైస్ 1965 జీవిత ప్రారంభం రాధాకృష్ణారావు 1920 సెప్టెంబర్ 10న బళ్లారి జిల్లాలోని హాదగలిలో తెలుగు కుటుంబంలో జన్మించినాడు ఆయన తండ్రి పోలీసు ఇన్స్పెక్టర్గా అక్కడ పనిచేసేవాడు నూజివీడు నందిగామ గ్రామాల్లో ఆయన చదివాడు విశాఖపట్నంలో స్కూల్ ఫైనల్ నుండి డిగ్రీ వరకు స్కాలర్షిప్ తో విద్యాభ్యాసం చేశాడు ఈ తరగతిలోనూ ఫస్ట్ ర్యాంక్ మిస్ కాలేదు బి.ఏ ఆనర్స్ పూర్తి చేశాడు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గణిత శాస్త్రంలో ఎంఎస్సీ డిగ్రీలు పొందాడు విశాఖపట్నం నుండి కలకత్తా వెళ్లి ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్లో చేరాడు 1943లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి గణాంక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని పొందాడు ప్రపంచంలో గణాంక శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ మొట్టమొదట పొందిన కొద్దిమంది వ్యక్తులలో ఆయన ఒకరు ఆయన ఆ విశ్వవిద్యాలయంలో మొదటి ర్యాంకును సాధించినాడు ఆ సంస్థలోనే లెక్చరర్ గా ఉద్యోగం చేశాడు ఆ సమయంలో ఎన్నో పరిశోధనలు చేశాడు ఆ పరిశోధనలతో భాగంగానే కేంద్రంలో పరిశోధనలు కొనసాగించే అవకాశాన్ని అందుకున్నాడు ఆయన పరిశోధనాంశములతో కేంబ్రిడ్జ విశ్వవిద్యాలయం కు చెందిన ప్రెస్ ఒక గ్రంథ రచనను వెలువరించింది అప్పటికి ఈయన వయస్సు 26 సంవత్సరములు మాత్రమే మరణము ఆయన 2023

కల్యంపూడి రాధాకృష్ణారావు



ఏప్రిల్ 2012లో చెన్నైలోని ఐఎస్సై-భారత గణాంకశాస్త్ర సంస్థ వద్ద కల్యంపూడి రాధాకృష్ణారావు

ఆగస్టు 22న న్యూ యార్క్ లోని బిఫోలో 102 సంవత్సరాల వయసులో మరణించినాడు ఈరోజు శతాబ్ది వృద్ధుడు కళ్లెంపూడి రాధాకృష్ణ రావు గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

# విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

విశ్వనాథ సత్యనారాయణ



జననం విశ్వనాథ సత్యనారాయణ

విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం విశ్వనాథ సత్యనారాయణ గారి జననము 10 సెప్టెంబర్ 1895 రోజున జన్మించినారు మరణము 18 అక్టోబర్ 1976 మరియు 20వ శతాబ్దపు తెలుగు రచయిత కవి సామ్రాట్ బిరుదాంకితుడు అతని రచనలలో కవిత్వం నవలలు నాటకీయ నాటకం చిన్న కథలు ప్రసంగాలు ఉన్నవి చరిత్ర తత్వశాస్త్రం మతం సామాజిక శాస్త్రం రాజకీయ శాస్త్రం భాషా శాస్త్రం మనస్తత్వశాస్త్రం స్పృహ అధ్యయనాలు జ్ఞానశాస్త్రం సౌందర్యం ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుంది ఈయన తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెల్లి పిల్ల వెంకట శాస్త్రి విద్యార్థి విశ్వనాథ ఆధునిక శాస్త్రీయ శైలిలో సంక్లిష్ట రీతుల్లో రాశారు ఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీ మద్రామాయణ కల్పవృక్షం రామాయణం కోరికలు తీర్చే దివ్యవృక్షం కిన్నెరసాని పాటలు మత్స్య కన్య పాటలు నవల వేయి పడగలు ది థౌసండ్ ఫుడ్స్ ఉన్నాయి అనేక అవార్డులలో ఆయన 1971లో పద్మ విభూషణ్ పురస్కారం తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యమునకు ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యమునకు పెద్దదిక్కు అతను చేపట్టిన సాహిత్య ప్రక్రియ లేదు కావ్యాలు కవితలు నవలలు నాటకాలు పద్య కావ్యాలు ప్రయోగాలు విమర్శలు వ్యాసాలు కథలు చరిత్రలు అతను పాండిత్యము ప్రతిఫలం జగమెరిగినవి అతను మాటల్లోనే నేను రాసిన పద్యాల సంఖ్య ప్రకటించబడిన సంఖ్య సుమారు ఇరువది వేలు ఉండవచ్చును నేను చింపి వేసినవి ఏ బదివేలు ఉండవచ్చును అతను వ్రాసిన రచనలన్నీ కలిపితే లక్ష పుట్టలు ఉండవచ్చును జననము విశ్వనాథ సత్యనారాయణ 10 సెప్టెంబర్ 1895 రోజున కృష్ణా జిల్లా నందమూరి గ్రామము ఉంగుటూరు మండలం గ్రామం మరణము 18 అక్టోబర్ 1976 రోజున గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో మరణించినాడు మరణ కారణం వృద్రోగం నివాస ప్రాంతం విజయవాడ ఇతర పేర్లు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వృత్తి, ఎస్ ఆర్ ఆర్ అండ్ సి వి ఆర్ కళాశాల విజయవాడలో తెలుగు ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్ ఆర్ ఆర్ కళాశాల కరీంనగర్ లో ప్రధాన చార్యుడు ప్రిన్సిపాల్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్ర ఆస్థాన కవి ప్రసిద్ధి కవి సామ్రాట్ తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత పదవి పేరు కవి సామ్రాట్ కళా ప్రపూర్ణ పద్మభూషణ్ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత గౌరవ డాక్టరేట్లు మొత్తం హిందూ మతం భార్య వరలక్ష్మమ్మ పిల్లలు కీర్తిశేషులు విశ్వనాథ అచ్చుత దేవరాయలు కీర్తిశేషులు స్వాహా దేవి కీర్తిశేషులు సత్యవతి కీర్తిశేషులు విశ్వనాథ పావని శాస్త్రి కనకదుర్గ తండ్రి శోభనాద్రి తల్లి పార్వతమ్మ విశ్వనాథ మాట్లాడే వెన్నుముక అని శ్రీశ్రీ వర్ణించాడు జివి సుబ్రహ్మణ్యం ఇలా చెప్పాడు ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక వీరానుమూర్తి వచన కవిత్వం వీణ అతను చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదు పట్టింది బంగారం చేయని పట్టులేదు గేయం రాసిన పద్యం రచించిన మొత్తం రాసిన మహాకావ్యాన్ని రచించిన విశ్వనాథ కృతిలో అతను దైవ ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది వాక్కులో వాక్యంలో శబ్దంలో సమానంలో భాగంలో భావనలో దర్శనంలో విమర్శనంలో భాషలో భూషణంలో ఒక వైఫల్యం వెల్లివిరుస్తుంది మహాకవిగా మనుగడ సాగించడానికి ఉండవలసిన మొదటి లక్షణం ఈ వ్యక్తిత్వం విశ్వనాథ 1895 సెప్టెంబర్ 10న మన్మధనామ సంవత్సరం భద్రపద బహుళ షష్టి కృష్ణాజిల్లా నందమూరి ఉంగుటూరు మండలంలో జన్మించినాడు విశ్వనాథ సత్యనారాయణ తండ్రి శోభనాద్రి తల్లి పార్వతి అతనిది తెలుగు వైదిక బ్రాహ్మణ కుటుంబం శోభనాద్రి జీవితం చాలా వరకు వైభవపీతంగా సాగిన చివరి దశలో దాతృత్వం గుణం వల్ల దారుణమైన పేదరికం అనుభవించాడు విశ్వనాథ సత్యనారాయణ తన చిన్నతనంలో సుఖప్రదమైన జీవితాన్ని అనుభవించాడు అతను మాటల్లో చెప్పాల్సి వస్తే మరి చిన్నతనంలో నేను యువరాజును పుట్టు భోగిని తరువాత కష్ట దిశ అనంతర కాలంలో శోభనాద్రి కేవలం అంగవస్త్రం పంచే మాత్రమే సర్వ వస్త్రాలుగా మిగిలాక కూడా దానాలు ఇచ్చి దూసిన మిగులు దోవతి నొక్కడు దాల్చిన స్థితిలో జీవించాల్సి వచ్చింది తండ్రి శోభనాద్రి మంచి భక్తుడు అతను వారణాసి వెళ్లి గంగానదిలో స్నానం చేయగా దొరికిన విశ్వేశ్వర స్వామి లింగాన్ని తీసుకువచ్చి స్వగ్రామమైన నందమూరిలో ప్రతిష్టించారు ఆలయం కట్టించాడు అతను ప్రభావం తమపై విపరీతంగా ఉందని విశ్వనాథ సత్యనారాయణ అనేకమాలు చెప్పుకున్నాడు విశ్వనాథ సత్యనారాయణ లోని దాతృత్వం భక్తి వంటి సుగుణాలు తండ్రి నుంచి వచ్చినవేనని చెప్పుకున్నారు విశ్వనాథ సత్యనారాయణ బాల్యంలో అతను పుట్టి పెరిగిన గ్రామం దానిలో దేశీకవిగా రీతులతో గానం చేసే బిక్షక బృందాలు పురాణ గాథలు నేర్చి ప్రవచించడంతో నిత్యం గడిపే స్వచనం అతను కవిత్వానికి పునాదులు వేశాయని చెప్పవచ్చు దాంపత్యం విశ్వనాథ సత్యనారాయణ మొదటి భార్య పేరు వరలక్ష్మి ఆమె అపురూపమైన వ్యక్తిత్వం గల మహా మనిషిగా విశ్వనాథ తరచు పేర్కొన్నారు వరలక్ష్మి సహచర్యం తనకు వరమని ఆమె వాళ్ళనే తాను ఒక కవిని కాదని పలు విధాలుగా అనేకమైన రచనల్లో పేర్కొన్నారు ఆమె సౌందర్యం పాతివృత్యం సంసారాన్ని దిద్దుకున్న తీరు వంటివి అతిలోకమైన లక్షణాలుగా వివరించాడు తాను స్వయంగా వట్టి నీరసబుద్ధి గలవాడనని తాను గొప్ప రసవేత్తను రస నష్టతను కావడానికి మహాకవిని కావడానికి మూలం ఆమెను అని పద్యరూపంగా పేర్కొన్నారు వారికి అచ్యుత దేవరాయలు అనే కుమారుడు కలిగాడు భార్య వియోగం ప్రధాన వ్యాసం వరలక్ష్మి రిషిత 1931 నుండి 1932 కాలంలో అతను మొదటి భార్య తనను రసవేత్తగా మలిచిన వ్యక్తి వరలక్ష్మి అనారోగ్యంతో మరణించారు ఆ వియోగదా దుఃఖ విశ్వనాథ జీవితంపై ఆలోచనలపై తీవ్రమైన ముద్రవేసింది అతను జీవితంలో గొప్ప కుదుపు తీసుకువచ్చింది తన జీవన సర్వస్వం వంటి ఆమె మరణం వల్ల అతనిలో కలిగిన వేదన తన చర్మంకంలోనూ పోలేదు అతను 360 ఏటా తొలి భార్య మరణించగా తన మరణించే సమయంలోనూ ఆమెనే తలుచుకున్నారని సన్నిహితులు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు వరలక్ష్మి మరణం పొందాక ఆ వియోగ బాధలలో రోజుల తరబడి వెలువడ్డ పద్యాలను కూర్చి 20,000 అనంతరం వరలక్ష్మి త్రిశక్తిగా ప్రచురించాడు 315న ఈ గ్రంథంలో వరలక్ష్మి మరణం కర్మకాండలో మొదలగునవి శృతిగా మిగిలిన బిగించగలడం వరకు అనేక సందర్భాల్లో వచ్చిన పద్యాలు ఉంటాయి తెలుగు సాహిత్యంలో నిలిచే నవలగా విమర్శకులు భావించిన విశ్వనాథ వేయి పడగలను నాయకుడైన ధర్మారావు పాత్ర నిజ జీవితంలో విశ్వనాథ సత్యనారాయణ అని ధర్మారావు భార్య అరుంధతి వరలక్ష్మమ్మ అని పేర్కొన్నారు ఆమె మహోన్నతం సహజ పాండిత్యం అనారోగ్యం మరణం వంటివని ఆ నవలలను వర్ణితమయ్యాయి అతను మహాకావ్యం రామాయణ కల్పవృక్షంతో కూడా వరలక్ష్మి మరణానికి గాఢమైన సంబంధం ఉంది శ్రీ రామచంద్రమూర్తి 36 ఏళ్ల వయసులో సీత వియోగం సంప్రాప్ ఇచ్చింది తనకు కూడా సరిగా అదే వయసులో ఆ భార్య వినియోగ మహా దుఃఖం సంప్రాప్తినిచ్చింది ఆ వియోగ వేద ఏమిటో తెలియనిదే తాను రామ కథను రసవంతం చేయలేదని భగవంతుడు తనకు ఆయోగ్యత కూడా కల్పించాడని వాపోయిన అతను జీవితం పై సాహిత్యం పై అలా వరలక్ష్మితో దాంపత్యము ఆమె అకాల మరణము తీవ్రమైన ప్రభావం చూపించాయి ఈరోజు విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్ణాటక మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపరిగి యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు కర్నాటి

మహాన్ న్యూస్

# ఎలవర్తి నాయుడమ్మ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

స్వర్గస్తులు నిలబడితే నాయుడమ్మ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 10 సెప్టెంబర్ 1922 మరణము 23 జూన్ 1985 ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రసాయన శాస్త్రవేత్త చర్మ పరిశోధనలు విశేష కృషి చేసిన మేధావి ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలో ఒక వ్యవసాయ కుటుంబంలో ఎదిగిన ఈయన స్వయం శక్తితో ప్రపంచస్థాయి చర్మ పరిశోధకుడిగా ఎదిగినాడు మద్రాసులోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ యూనివర్సిటీలో చదివిన ఈయన అదే సంస్థకు సుదీర్ఘకాలం పాటు డైరెక్టర్ గా పని చేసినారు అమెరికా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఎట్ పొందాడు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఈయనకు తమ సలహాదారులుగా నియమించుకున్నారు 1978లో ఇంజనీరింగ్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యాభివృద్ధి కోసం వేసిన కమిటీకి ఈయన అధ్యక్షుడిగా వ్యవహరించినాడు ఈ కమిటీ ఆధ్వర్యంలో గేట్ ప్రవేశ పరీక్ష ప్రారంభించారు 1985 లో మాంట్రియల్ లో జరిగిన ఒక సదస్సులో పాల్గొని వస్తుండగా విమాన ప్రమాదంలో మరణించినాడు 1986 నుంచి ఆయన సంస్మరణర్థం డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక పురస్కారాన్ని అందజేస్తున్నారు 10 సెప్టెంబర్ 192 రోజున ఎలవర్రు గ్రామం గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన్మించినాడు మరణము 23 జూన్ 1985 వయసు 62 సంవత్సరములు అట్లాంటిక్ సముద్రము ఐర్లాండ్ దక్షిణ భాగంలో మరణించినాడు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రసాయన శాస్త్రవేత్త బాల్యం విద్యాభ్యాసం నాయుడు అమ్మ 10 సెప్టెంబర్ 1922 రోజున గుంటూరు జిల్లా ఎలవర్రు గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించినాడు గ్రామ పాఠశాలలో ప్రాథమిక విద్య అభ్యసించిన పేమట గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివినాడు 1943లో కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో రసాయ టెక్నాలజీలో ఉన్నత విద్య అభ్యసించి మద్రాసు చర్మ టెక్నాలజీ సంస్థలు ప్రత్యేక అదే సంస్థలు అంచలంచలుగా ఎదిగి డైరెక్టర్ అయ్యాడు 1958 నుండి 1971 వరకు సుదీర్ఘ కాలము డైరెక్టర్గా ఉన్నాడు తన ఆధ్వర్యంలో చర్మ పరిశోధన సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లాడు అమెరికాలోని లీహై యూనివర్సిటీలో అంతర్జాతీయ చర్మశుద్ధి అంశం మీద డాక్టరేట్ పీహెచ్డీ డిగ్రీ పొందాడు పరిశోధనలు అమెరికాలోని చర్మ పరిశుభ్రం చేసే పరిశ్రమలో అఖండ పరిశోధనలు చేసి అద్భుత విజయాలను సాధించినాడు 1943 నుండి 1945 నడుమ కాలంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ మద్రాసులో శాస్త్రవేత్తగా చేసిన పరిశోధనలు మేలవించగా అమెరికాలో చేసిన పరిశోధన కృషి ఫలవంతమైనది తిరిగి మాతృదేశానికి వచ్చి 1951లో సెంట్రల్ లెదర్ రీసెర్చ్ యూనివర్సిటీలో శాస్త్రవేత్తగా చేరారు ఎన్నో నూతన లాభదాయక ప్రణాళికలను రూపొందించి చర్మకార పరిశ్రమను అభివృద్ధి చేశారు కేంద్ర చర్మ పరిశోధన సంస్థను సాటిలేని పరిశోధన సంస్థగా రూపొందించినాడు ఈ సమస్త జాతీయస్థాయిలో ఎదిగి పారిశ్రామిక అభివృద్ధిలోనూ గ్రామీణ అభివృద్ధిలోను గణనీయమైన పాత్ర పోషించింది 1956లో అదే సంస్థకు డైరెక్టర్గా పదోన్నతి పొందినాడు నాయుడమ్మ ఖనిజాలు మొక్కలు హోల్టి హైట్స్ మొదలైన వాటి కలయిక నిర్మాణ శైలి రంగాలలో కూడా విశేష పరిశోధనలు చేశాడు ఇవన్నీ తోలు పదును చేసే వినూత్న ఏజెంట్స్ గా వివరించి అంతర్జాతీయ గుర్తింపును పొందాడు జన్మ చేత రైతును వృత్తి చేత అస్పరశుడిని అని తమ చర్మశాస్త్ర సాంకేతిక పరిశోధన వృత్తిని గురించి అప్పుడప్పుడు చమత్కరించేవారు ఈయన పరిశోధన కృషి ఫలితంగా మన దేశపు చర్మ తయారీ వస్తువులు అనేక వాటికి విదేశాలలో విశేషమైన ఆదరణ గిరాకీ ఏర్పడ్డాయి అంతేకాదు విజ్ఞాన వినిమయ కృషితో అలిగిన దేశాలకు ఇతర దేశాలకు మధ్య రమణీయ సేతువుగా రూపొందారు ప్రారంభం నుంచి మద్రాసు సిఆర్ఐ లో సన్నిహిత సంబంధాలు పెంచుకున్నాడు దాని అభివృద్ధికి ఆహరహం శ్రమించాడు సంస్థలోని వివిధ ప్రయోగశాలలకు నూతన రూపురేఖలు దిద్దాడు నూతన లేబరేటరీలను ప్రణాళికలను వేసి డిజైన్ రూపకల్పన చేసి స్థాపింప చేశాడు అత్యాధునిక శైలిలో తోళ్లపాటునకూ శుద్ధికి పైలెట్ ప్లాంట్లను దేశస్థాయిలో తొలిసారిగా అనులే కోల్పోవడానికి దోహదపడ్డాడు లేదా సైన్స్ మాసపత్రికను చాలా కాలం సంపాదకులుగా ఉన్నాడు ఈయన 1975లో ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియన్ స్టాండర్డ్ ఇనిస్ట్యూట్ సంస్థల ఫెలోషిప్ లను అందుకుని పరిశోధనలో అగ్రగామిన బాసిలినాడు దేశ విదేశా ప్రఖ్యాత సంస్థలలో గౌరవ సభ్యత్వాన్ని అందుకున్నాడు అమెరికన్ లెదర్ కెమిస్ట్రీ అసోసియేషన్ ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ లెదర్ ట్రేడ్ కెమిస్ట్రీ సొసైటీ ఆఫ్ బ్రదర్ ట్రేడ్ కెమిస్ట్రీ బ్రిటన్ మొదలగు సంస్థలలో గౌరవ సభ్యులుగా ఉన్నారు ఇనిస్ట్యూట్ ఆఫ్ కెమిస్ట్రీ అసోసియేషన్ ఆఫ్ లిథర్ కెమిస్ట్ మొదలగు ప్రసిద్ధి చెందిన సంస్థలకు అధ్యక్షులుగా వ్యవహరించాడు ఇంతటి ఘనమైన హోదాలను నిర్వహించినప్పటికీ సమావేశాలలో ఇతర సభలలో అపరచితులతో సందర్భ వాప్యత్తు నా పేరు నాయుడమ్మ అంటారండి అని అతి సాధారణంగా తనను తాను పరిచయం చేసుకునేవాడు ఎంతటి వారినైనా ఈయనలోని నిరాడంబరత్వం నిషితమేధస్సు విషవి విచలనం అనుభవం ఇట్టే ఆకట్టుకునేటివి ప్రభుత్వ గౌరవ సలహాదారుగా ఈయనలోని నిషిత మేధాశక్తిని నిరాడంబరతను గుర్తించిన నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈయనను రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుగా నియమించి గౌరవించినాడు ఆ తరువాత గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈయనను గౌరవ పదవిలో కొనసాగిస్తూ ఈయన పరిణతను సుదీర్ఘ అనుభవ సారాన్ని విలువయోగించుకున్నారు తమిళనాడు ప్రభుత్వానికి కూడా గౌరవ సలహాదారుగా ఉన్నారు మన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సైన్స్ టెక్నాలజీలను ఉపయోగించి వెనుకబాటుతనాన్ని ఆర్థికంగా పూపుమాపేందుకు వెనుకబడిన జిల్లాల దత్తత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అనూహ్యంగా సత్ఫలితాలను సాధించిన ఈ కార్యశీలి పలు విశిష్ట గౌరవాలు అందుకున్నాడు వ్యక్తిత్వం సామాన్య మానవుని కోసం విజ్ఞాన శాస్త్రం అనే ఉత్తమ సదాశయాన్ని ఆచరణలోకి తెచ్చిన ఉదాత్తుడైన నాయుడమ్మ గొప్ప వైజ్ఞానికుడు

యలవర్తి నాయుడమ్మ



నాయుడమ్మ

విద్యావేత్త చదువులు ముగించుకుని ఉద్యోగాలలో ప్రవేశించిన తర్వాత కాస్త మంచి జీతమే వస్తుందనుకోగానే సంవత్సరములో ఒక నెల జీతం అందుబాటులో ఉన్న పేద విద్యార్థులకు కేటాయించారు ఈ సహాయమును దానంగా పరిగణించలేదు తాను సహకరిస్తున్నట్లుగా అన్యులు ఎవరికి తెలియకుండా గుప్తంగా అందిస్తూ వచ్చాడు ఇంటికి ఉదార మనస్తత్వం వ్యక్తిగత జీవితంలో దెబ్బతిన్నట్లుగా ఆరోపణలు లేకపోలేదు ఇంగ్లీష్ భాషను రమణీయంగా తెలుగును మరింత తీయదనంతో మాట్లాడేవారు పరిశోధనలు ఉద్యోగాలకు సంబంధించిన అనుభవాలను సన్నిహితులకు వివరించడంలో కూడా వైజ్ఞానిక సరళిని అనుసరించేవారు ఈయనతో ఒకసారి సంభాషణ జరిపిన వారు కూడా తమ జీవితంలో ఒక మధుర శృతిని చిరకాలస్మృతిగా సంఘటనగా మరిచిపోలేరు గౌరవ పదవులు ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్గా 1981 నుండి 1982 వరకు భారత శాస్త్ర సాంకేతిక పరిశోధన సంస్థకు డైరెక్టర్ జనరల్ గా పనిచేసే పేరు ప్రఖ్యాతలు పొందాడు 1965లో ఎంఎస్ యూనివర్సిటీ వడోదర వారు డాక్టర్ కేజీ నాయక్ గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు 1971లో భారత ప్రభుత్వము నుండి పద్మశ్రీ పరిష్కారం రాజ్యలక్ష్మి సంస్థ నుండి శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం పొందాడు ఎన్నో జాతీయ అంతర్జాతీయ శాస్త్ర సంస్థలలో సభ్యులుగా ఉన్నాడు మరణము 1985 జూన్ 23న మాంట్రియాల్లో జరిగిన ఒక సదస్సులో పాల్గొని స్వదేశం తిరిగి వస్తుండగా విమానం పేలిపోయి దుర్మరణం పాలయ్యాడు ఈరోజు నాయుడమ్మ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనం మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్ గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## నేడు పెళ్లి రోజు జరుపుకుంటున్న నారా చంద్రబాబు నాయుడు గారికి వారి ధర్మపత్ని నారా భువనేశ్వరి గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

ఈరోజు 45వ పెళ్లిరోజు జరుపుకుంటున్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత విశ్వనగర్ విజేత నారా చంద్రబాబు నాయుడు గారికి వారి ధర్మపత్ని నారా భువనేశ్వర్ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి వీరాభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి అల్లుడుగా మరియు నారా భువనేశ్వరి గారికి తండ్రిగా స్వర్గీయ ఎన్టీ రామారావు గారి వీరాభిమాని నా అన్నకు తమ్ముడిగా నారా చంద్రబాబు నాయుడు గారికి చిన్న మామగా నారా భువనేశ్వరి గారికి బాబాయిగా మీ అందరి అభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు వివాహ మహోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మీ ఇద్దరికీ మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు నా అల్లుడు గారికి పాదాభివందనాలు తెలుపుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి తమ్ముడు గా నందమూరి కుటుంబానికి నారా కుటుంబానికి వీరాభిమానిగా అన్నగారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొలినాళ్లలో అనగా 1982లో అన్నగారి తెలుగుదేశం పార్టీలో క్రియాశీల సభ్యత్వం పొందిన నేను అన్నగారు తెలుగుదేశం పార్టీని కేవలం 9 నెలలలోనే అధికారంలోకి తెచ్చిన ప్రజల మనిషి అన్నగారు గెలుపొందిన తొలి రోజు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి మొట్టమొదటి సంతకం పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాండలిక వ్యవస్థను తీసుకురావడంతో మా మహేశ్వరం మండలముగా ఏర్పడింది మండలము ఏర్పడిన తొలినాళ్లలో నేను మహేశ్వరం మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది మరియు విద్యార్థిని విద్యార్థులకు యువతి యువకులకు అందరికీ సేవలు అందించిన మీ కర్నాటి ఈరోజు వివాహ మహోత్సవం జరుపుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి వారి ధర్మపత్ని నారా భువనేశ్వరి గారికి మీరు మరిన్ని పెళ్లిరోజులు




జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ కర్నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ స్థాయి అమరావతిని నిర్మిస్తున్న బాబు గారు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా మహేశ్వరం నియోజకవర్గాన్ని మా రంగారెడ్డి జిల్లాను ప్రపంచ స్థాయి అభివృద్ధిని చేసిన చంద్రబాబునాయుడు గారు హైటెక్ సిటీని నిర్మించి వందల మంది వేల మందికి లక్షల మంది యువతి యువకులకు ఉపాధి ఉపాధి అవకాశాలు కల్పించి ఇప్పటికీ ఎప్పటికీ బాబు గారిని మరవని యువతి యువకులు మరియు మా మహేశ్వరం మండలానికి మా ప్రాంతానికి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ తేవడంలో మా మండల వాసి మా మండల బీసీ నాయకుడు మాజీ హోం శాఖ మాత్యులు మీరిద్దరూ మా మహేశ్వరం మండలమును ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన బాబు గారికి దేవేందర్ గౌడ్ గారికి అభినందనలతో మీరు తెచ్చిన జాతీయ అంతర్జాతీయ స్థాయి కంపెనీలలో ప్రస్తుతం వందల మంది వేల మంది లక్షల మంది ఉపాధి పొందుతున్నారు మీ ఇద్దరి పట్టుదల వలన మీ ఇద్దరి కార్యదీక్ష వలన మా ప్రాంతానికి ఔటర్ రింగ్ రోడ్ ఫ్యాబ్సిటీ హార్డ్వేర్ పార్క్ తదితర పార్కులను నిర్మించి ప్రస్తుతం మా మహేశ్వరం మండలం మా మహేశ్వరం నియోజకవర్గం ప్రపంచ స్థాయిలో చూపించిన మీ ఇద్దరూ మరియు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు మా ప్రాంత వాసి మా కల్వకుర్తివాసి ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం మీర్ఖాన్పేట్ గ్రామం లో సుమారు 30 వేల ఎకరాలలో భారత్ ఫ్యూచర్ సిటీని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతూ ఫీచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## బీడీ జట్టి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు బీడీ జట్టి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బీడీ జట్టిగా పిలువబడే బసప్ప దానప్ప జెట్టి తాత్కాలిక భారత రాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించిన వారిలో రెండవవాడు 1974 ఆగస్టు 24 నుండి రాష్ట్రపతిగా పనిచేయుచున్న పకృతి అహ్మద్ హఠాత్తుగా మరణించడంతో బసప్ప జట్టి కొంతకాలం తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసినాడు ఇతని తండ్రి దానప్ప జట్టి తల్లి సంగమ్మ వీరిది కన్నడ లింగాయత్ కుటుంబం తండ్రీ కిరణ వ్యాపారి ముక్కుసూటి మనిషి అని పేరు పడ్డ జట్టి కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా జమకండి. తాలూకా సవాల్కి గ్రామంలో 1912 సెప్టెంబర్ 10న జన్మించినాడు మృదువుగా మాట్లాడే జడ్పీ పురత్పాలక సంఘం సభ్యుడిగా రాజకీయ జీవితంతో ప్రారంభమై ఐదు జశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో భారత దేశపు రెండవ అత్యున్నత కార్యాలయానికి ఎదిగాడు ఉపరాష్ట్రపతిగా 1974 నుండి 1979 వరకు కొనసాగినాడు బసప్ప దానప్ప జెట్టి 10 సెప్టెంబర్ 1912 రోజున జంకండి సవాల్కి గ్రామంలో జన్మించినాడు మరణము, 2 జూన్ 2002 ఇతర పేర్లు బసప్ప దానప్ప జట్టి చదువు బి ఎ ఎల్ ఎల్ బి వృత్తి న్యాయవాది క్రియాశీలక సంవత్సరాలు ఉపరాష్ట్రపతిగా 1974 నుండి 1979 వరకు భారత రాష్ట్రపతి భారత ఉపరాష్ట్రపతి తల్లితండ్రులు దానప్ప జట్టి తండ్రి సంగమ్మ తల్లి ప్రారంభ జీవితము జట్టి కుటుంబ ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని విద్యను పూజ చేశాడు బసప్ప శెట్టి బి ఏ ఎల్ ఎల్ బి చదివి అనేక పదవులు చేపట్టాడు బొంబాయి విశ్వవిద్యాలయంతో అనుబంధంగా ఉన్న కొల్హాపూర్ లోని రాజారాం లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు తరువాత అతను తన స్వస్థలమైన సంఖండిలో న్యాయవాద వృత్తి ప్రారంభించి చాలా తక్కువ కాలం పాటు మాత్రమే న్యాయ ప్రాక్టీస్ ను ప్రారంభించినాడు రాజకీయ జీవితం 1940లో జడ్పీ జంకండి లో మునిసిపాలిటీ సభ్యుడిగా రాజకీయాల్లో ప్రవేశించినాడు తరువాత 1945లో జంకండి పురపాలక సంఘం అధ్యక్షుడు అయ్యాడు తరువాత జంకండి రాష్ట్ర శాసనసభ సభ్యునిగా ఎన్నికై కర్ణాటక రాచరికపు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా నియమించబడ్డాడు 1945లో అతను జంకండి రాష్ట్రానికి దివాన్ ముఖ్యమంత్రి అయ్యాడు దివాన్ గా మహారాజ్ శంకర్రావు పట్వర్ధనతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాడు చిన్న రాజ్యానికి ముఖ్యమంత్రిగా భారత యూనియన్ లోకి ప్రవేశించాడు జంక్ కంటిని ముంబై రాష్ట్రంలో విలీనం చేసిన తరువాత 1945 మార్చి 8న జట్టి చట్టబద్ధమైన తన న్యాయవాద వృత్తి తిరిగి కొనసాగించడానికి వచ్చి 20 నెలలు అతని వృత్తిని కొనసాగించాడు తరువాత జెట్టి విరిగిన ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడానికి బొంబాయి రాష్ట్ర శాసనసభ సభ్యునిగా నామినేట్ అయ్యాడు అతని నామినేషన్ అయిన వారంలోనే అప్పటి బాంబే ముఖ్యమంత్రి బిజీ కేర్ కు పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించబడ్డాడు ఆ సామర్థ్యంలో కొన్ని సంవత్సరాలు పనిచేశాడు 1952 సార్వత్రిక ఎన్నికల తరువాత అప్పటి బాంబే ప్రభుత్వ ఆరోగ్య కార్మిక మంత్రిగా నియమించబడ్డాడు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వరకు ఆ పదవిలో కొనసాగినాడు మరణము, 2 జూన్ 2002 రోజున చనిపోయినాడు ఈరోజు బీడీ జట్టి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## చిత్రపటంలో శ్రీ కూన శ్రీశైలం గౌడ్

ప్రపంచాన్ని చాటిన వీర వనిత.



**మహాన్ న్యూస్ సెప్టెంబర్ 10,-- విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్.** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శ్రీ కూన శ్రీశైలం గౌడ్,, కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణి నాయకులు,, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్.

## చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి...

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...

నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

విజయ్ గణేష్ చిన్నరంగారి...



**మహాన్ న్యూస్,సిద్దిపేట 10 సెప్టెంబర్:** వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (౯==కా) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని, ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయాలనీ వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో చాకలి రాష్ట్రం లో రజకుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ముందుకు సాగుతూ రజకుల హక్కుల సాధన దిశగా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. హక్కుల సాధన కోసం చైతన్యంతో ముందుకు సాగాలనీ కోరారు. చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు....ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు మరియు తొగుట మండల రజక సంఘం అధ్యక్షుడు గణపతి చందు రాచకొండ శ్రీనివాస్, చికోడ్ వేణు, పోతరాజు యాదగిరి, పరశు రాములు, కనకరాజు, నరేష్, అరవింద్, వేణు సంజీవ్ లు పాల్గొన్నారు....

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551